## శ్రీకాంత్ వివాహ వేడుకకు హాజరైన మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



కోదాడ, జూలై 10(వుదయం) కోదాడ మండలం గుడిబండ గ్రామానికి చెందిన సోమపొంగు కనకరత్నం--రామ నర్సమ్మ దంపతుల కుమారుడు శ్రీకాంత్ వివాహ వేడుక చిలుకూరు మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ కార్యక్రమానికి కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వధూవరులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో దాంపత్య జీవితం గడపాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

## నల్గొండ పట్టణ లో మెడ్ ప్లస్ మందుల షాపు ప్రారంభోత్సవం

**47వ డివిజన్ కార్పొరేటర్ అబ్బ గోని కవిత రమేష్**



నల్గొండ టౌన్ వుదయం వార్త ప్రతినిధి జూలై 10 నల్గొండ పట్టణ కేంద్రంలో గవర్నమెంట్ హాస్పిటల్ వెనుక బస్టాండ్ నుండి పానగల్ పోయే రోడ్డు వైపు మేడిప్లస్ మందుల దుకాణం ప్రారంభం మేడిప్లస్ మేనేజర్ డైరెక్టర్ జై వీరస్వామి మాట్లాడుతూ ఈ మందుల దుకాణంలో అందరికీ అందుబాటులో ధరలు ఉన్నాయని నల్గొండ పట్టణ ప్రజలు వివిధ గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు అదేవిధంగా ప్రతి గురువారం మలక్ పేట యశోద హాస్పిటల్ డాక్టర్లు ఈ హాస్పిటల్ వచ్చి ప్రతి పేషెంట్ కు ఏ ప్రాబ్లం ఉన్నా ఇక్కడ చూసి మందులు సరిపోయిన ధరలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు షుగర్ బీపీ థైరాయిడ్ గ్యాస్ ట్రబుల్ మానసిక వైద్య సంబంధించిన వివిధ రోగాలకు అందుబాటులో ఉంటారని తెలిపారు కార్యక్రమంలో పాల్గొన్నవారు మలక్ పేట్ యశోద హాస్పిటల్ డాక్టర్ గుత్తా శశిధర్ రెడ్డి డాక్టర్ ఉప్పలపాటి యోగేంద్ర, హాస్పిటల్ సిబ్బంది కుటుంబ సభ్యులు బంధువులు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు

## 16 రోజుల మహోత్సవాల్లో భాగంగా రామాలయంలో ప్రత్యేక పూజలు -- అన్నదాన కార్యక్రమం



కోదాడ జూలై 10(వుదయం) కోదాడ మండలంలోని కాపుగల్లు శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో 16 రోజుల మహోత్సవాల సందర్భంగా గ్రామ సర్పంచ్ దొంతగాని అప్పారావు, ఆయన సతీమణి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య దంపతులకు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

## రాములు గౌడ్ సేవలు చిరస్మరణీయం.. దశదిన కార్యక్రమంలో నివాళులు

**మండల అధ్యక్షుడు కాసర్ల కోటేశ్వరరావు**



మునగాల జులై 10 (వుదయం): - మండలంలోని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మండవ శ్రీను తండ్రి, దివంగత మండవ రాములు గౌడ్ దశదిన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి మునగాల మండల అధ్యక్షులు కాసర్ల కోటయ్య హాజరై మండవ రాములు గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాములు గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ డివిజన్ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ (బోస్), ఖాజా గౌడ్, సాయి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొని దివంగత రాములు గౌడ్‌కు నివాళులర్పించారు.

## ప్రభుత్వాన్ని బద్నాం చేయడమే బీఆర్ఎస్ లక్ష్యం

**కేసీఆర్ హయాంలో రూ.8.20 లక్షల కోట్ల ఆర్థిక విధ్వంసం - పటేల్ రమేష్ రెడ్డి**



సూర్యాపేట జులై 10 వుదయం ప్రతినిధి గత తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని, సుమారు రూ.8.20 లక్షల కోట్ల మేర ఆర్థిక విధ్వంసం సృష్టించారని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం సూర్యాపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయడమే బీఆర్ఎస్ నాయకుల లక్ష్యంగా మారిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణతో పాలన సాగిస్తోందని, ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగులు జీతాల కోసం నెలల తరబడి ఎదురుచూడాల్సి వచ్చేదని, కానీ ప్రస్తుతం ప్రతి నెల ఒకటో తేదీనే ఉద్యోగులు, కాంట్రాక్ట్ సిబ్బందికి జీతాలు చెల్లిస్తున్నామని, పెండింగ్ బకాయిలను కూడా క్లియర్ చేస్తున్నామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టును బీఆర్ఎస్ నేతలు ప్రజల ప్రయోజనాల కోసం కాకుండా స్వప్రయోజనాల కోసం ఉపయోగించుకున్నారని ఆరోపించారు. రూ.1.27 లక్షల కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ప్రాజెక్టు ద్వారా కొత్తగా ఒక్క ఎకరాకు కూడా సాగునీరు అందలేదని విమర్శించారు. తుమ్మిడిహెట్టి వద్ద నిర్మిస్తే గ్రావిటీ ద్వారా నీరు వచ్చేదని తెలిసినా, అంచనాలు పెంచి భారీ కమీషన్ల కోసం మేడిగడ్డ వద్ద నిర్మించారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు లి"కాళేశ్వరం" నుంచి "కూలేశ్వరం"లిగా మారిపోయిందని, 50 టీఎంసీల నీటిని కూడా ఎత్తిపోసే సామర్థ్యం లేకపోయినా వేల కోట్ల అప్పులు రాష్ట్ర ప్రజలపై మోపారని అన్నారు. మేడిగడ్డ బ్యారేజ్‌ను పూర్తిస్థాయిలో నింపితే పరిసర గ్రామాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. హరీష్ రావు, కేటీఆర్‌లపై విమర్శలు గుప్పిస్తూ, వారిద్దరూ "బిల్లా-రంగా" తరహాలో పోటీ పడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మూడు వారాల్లో కాళేశ్వరం ప్రాజెక్టును బాగు చేస్తానని చెప్పే హరీష్ రావు, గత తొమ్మిదేళ్లలో ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబం వేల ఎకరాల ఫామ్ హౌస్‌లు ఎలా సంపాదించిందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దమ్ముంటే కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి కాళేశ్వరం ప్రాజెక్టుపై బహిరంగ చర్చకు సిద్ధం కావాలని సవాల్ విసిరారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి నియోజకవర్గంలో 3,000 ఇందిరమ్మ ఇళ్లను రూ.5 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. పేదల సొంతింటి కలను నిజం చేస్తున్న ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు బీఆర్ఎస్ నాయకులకు లేదన్నారు. సూర్యాపేటకు కాళేశ్వరం ద్వారా నీళ్లు వచ్చాయని జగదీశ్ రెడ్డి చేస్తున్న ప్రచారం పూర్తిగా అసత్యమని, వాస్తవానికి జలయజ్ఞం కింద శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ద్వారానే ఈ ప్రాంతానికి సాగునీరు అందిందని స్పష్టం చేశారు. త్వరలోనే కాళేశ్వరం ప్రాజెక్టులోని లోపాలను సరిచేసి ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకువస్తామని, బీఆర్ఎస్ చేసిన ఆర్థిక నష్టాన్ని అధిగమిస్తూ తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని పటేల్ రమేష్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## చిలుకూరు నూతన ఎస్ఐ ని సన్మానించిన మండల విలేకరులు



చిలుకూరు జూలై 10:( వుదయం ) చిలుకూరు మండల విలేఖరుల ఆధ్వర్యంలో ప్రింట్ మీడియా సంబంధించిన జర్నలిస్టులు మంగళవారం చిలుకూరు పోలీస్ స్టేషన్ లో నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన బండి మోహన్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఎస్ఐ బండి మోహన్ బాబు మాట్లాడుతూ, ప్రజా రక్షణతో పాటు వారి సమస్యలు పరిష్కరిస్తూ శాంతిభద్రతలు పరిరక్షించడం పోలీసుల ప్రథమ కర్తవ్యమని, అదేవిధంగా పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధితులకు జరిగే న్యాయం ద్వారానే పోలీసులకు గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు మండల విలేఖరులు కందుకూరి వంశీ కృష్ణ (జనం సాక్షి),కాంపాటి శ్రీనివాసరావు(వుదయం), షేక్ మీరా సాహెబ్ (ప్రజావాణి),కృష్ణ మూర్తి (విజన్ ఆంధ్ర), మల్లెపంగు ఉపేందర్(ప్రజా పక్షం), ముక్క వెంకన్న(నేటి సాక్షి)తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం జెవివి కృషి ప్రశంసనీయం

**జిల్లా విద్యాశాఖ అధికారి బి. బిక్షపతి**



శుక్రవారం భువనగిరిలో డీఈఓ ఆఫీసులో జన విజ్ఞాన వేదిక సభ్యత్వ నమోదు కార్యక్రమం సందర్భంగా " నేను ఆడపిల్లను " అనే వాల్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన అనంతరం బిక్షపతి మాట్లాడుతూ శాస్త్రజ్ఞానం ద్వారా మూఢవిశ్వాసాలను అశాస్త్రీయ భావాలను ఎండకట్టడంతోపాటు ప్రజలు ఎదుర్కొంటున్న అనేక మౌలిక స్వభావాలను గూర్చి సమగ్రమైన శాస్త్రీయ అవగాహనను పెంపొందించడం, వాటికి పరిష్కారాలను అన్వేషించడంలో జె వి వి కృషి బాగుందని అన్నారు. ప్రకృతి పానీయాలను సేవించాలని, కాలుష్య నియంత్రణ ఉండాలని ప్లాస్టిక్ వ్యతిరేక పోరాటాలు జీవవైద్యాన్ని కాపాడుకోవడం కోసం విశేష కృషి చేస్తుందని తెలిపారు. ప్రజల కోసం సైన్సు, ప్రగతి కోసం సైన్స్ సాలంబలం కోసం సైన్స్ అనే ఆశలతో జనవిజ్ఞాన వేదిక ముందుకు వెళ్తుందని అన్నారు. దీంతోపాటు సమాజంలో ఉన్న మూఢనమ్మకాలు పారదోలుటకు కూడా కృషి చేస్తుందని అన్నారు. నేను ఆడపిల్లను అందుకే నేను తప్పక చదవాలి అనే వాల్ క్యాలెండర్ కు విశేష స్పందన లభించిందని ఆడపిల్లలు చదువుకోవాలనే జనవిజ్ఞాన వేదిక చేస్తున్న ప్రయత్నం అభినందనీయం. మీరు ఆకట్టుకుంటున్నాయని అన్నారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి ఎన్. వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం చెకుముకి, సైన్స్ టాలెంట్ టెస్ట్ లు నిర్వహిస్తున్నామని రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షల మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొంటున్నారని తెలిపారు. జనవిజ్ఞాన వేదిక అనునిత్యం ప్రజల్లో, విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన పెంపొందించుకోవడం కోసం ప్రయత్నం చేస్తుందని, మాసైన్స్ సంస్థ అభివృద్ధికి మీ అందరి సహకారాల ం కావాలని మా సంస్థలో సభ్యులుగా చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.ఆర్.టి.యు జిల్లా అధ్యక్షులు కే. అమరేందర్, జి సి డి ఓ రాధ, సెక్టోరల్ ఆఫీసర్స్ నాగిరెడ్డి, అయ్యంగార్, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు కరుణాకర్ రెడ్డి, శశిధర్ రెడ్డి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## వనమహోత్సవంలో పాల్గొన్న

**డిప్యూటీ కమిషనర్ జాన్ వెస్లీ**



దమ్మపేట జులై 10 (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం పట్వారి గూడెం హైస్కూల్లో వనమహోత్సవం లో భాగంగా డిప్యూటీ కమీషనర్ జాన్ వేస్లీ, మరియు డి ఆర్ డి ఓ విద్యాచందన, సీఈఓ నాగలక్ష్మి, డిపిఓ అనూష , ఎంపీడీఓ రవీంద్రారెడ్డి , మొక్కలు నాటే కార్యక్రమం లో పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒడాలని నాటిన ప్రతి మొక్కను కాపాడుకోవాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎంపీవో రామారావు , ఏపీవో సుధాకర్, పట్వారి గూడెం సర్పంచ్ అర్జున్ , అంకంపాలెం సర్పంచ్ గురుమూర్తి, హెచ్ఎం లక్ష్మి ,సెక్రటరీ జాన్ పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, పంచాయతీ సిబ్బంది, వీబీ జి రామ్ జీ సిబ్బంది పాల్గొని మొక్కలు నాటినారు

## అభివృద్ధిని చూసి ఓర్వలేకే బొల్లం మల్లయ్య ఆరోపణలు"



కోదాడ, జూలై 10(వుదయం) కోదాడ నియోజకవర్గంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అసత్య ప్రచారానికి పాల్పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావెళ్ల కృష్ణారావు మరియు మైలారి శెట్టి భాస్కర్ విమర్శించారు. శుక్రవారం కోదాడలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం మాజీ ఎమ్మెల్యేకు అలవాటుగా మారిందన్నారు. బొల్లం మల్లయ్య యాదవ్ ఇటీవల నిర్వహించిన మీడియా సమావేశంలో చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ భూములు, చెరువులు, మైనింగ్, ఆక్రమణలు తదితర అంశాలపై చేసిన ఆరోపణలకు నిజంగా ఆధారాలు ఉంటే వాటిని ప్రజల ముందుంచాలని సవాల్ విసిరారు. ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లించేందుకే నిరాధార విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. కోదాడ నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయలతో రోడ్లు, తాగునీటి పథకాలు, గ్రామీణాభివృద్ధి, పట్టణ మౌలిక వసతులు, విద్య, వైద్య రంగాలు, సాగునీటి ప్రాజెక్టులు, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని పేర్కొన్నారు. ఈ అభివృద్ధిని ప్రజలు ప్రత్యక్షంగా చూస్తున్నప్పటికీ, అది కనిపించనట్లుగా మాట్లాడటం ప్రజలను అవమానించడమేనన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలని, ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాలని మాజీ ఎమ్మెల్యేకు సూచించారు. సంచలన వ్యాఖ్యలు, దుష్ప్రచారాలతో అభివృద్ధిని అడ్డుకోలేరని స్పష్టం చేశారు. చివరగా, ఆధారాలు లేని ఆరోపణలు చేసినందుకు మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, అలాగే కోదాడ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు.

## జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలి

**డిపో మేనేజర్ కు టీడబ్ల్యూజేఎఫ్ వినతి**



సూర్యాపేట జులై 10; వుదయం ప్రతినిధి జర్నలిస్టులకు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కోసం బస్ పాస్ లు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ - టీడబ్ల్యూజేఎఫ్ సూర్యాపేట జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం సూర్యాపేట ఆర్టీసీ డిపో మేనేజర్ వి. సునీత ని కలిసి జిల్లా కమిటీ సభ్యులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు పాల్వాయి జానయ్య, కార్యదర్శి ముషం హరిప్రసాద్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా సేవలందిస్తున్నారని అన్నారు. ప్రధాన డిమాండ్లు: రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులందరికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలి ప్రస్తుతం ఉన్న 1/3 రాయితీ విధానాన్ని రద్దు చేయాలి. కొన్ని సార్లు దీని పేరుతో దాదాపు 50% వరకు చార్జీలు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్రంలో మహిళలకు ఉచిత ప్రయాణం ఇచ్చినట్లే జర్నలిస్టులకు కూడా ఉచిత బస్ పాస్ లు ఇవ్వాలి తెలంగాణ ఆర్టీసీ బస్సులు ఇతర రాష్ట్రాలకు వెళ్లినప్పుడు కూడా ఈ సదుపాయం వర్తించాలి ఆర్థిక ఇబ్బందులు యాజమాన్యాలు సరైన జీతాలు ఇవ్వకపోయినా జర్నలిస్టులు ప్రజాసేవ కోసం వార్తల సేకరణ నిమిత్తం ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నారని తెలిపారు. ప్రస్తుత 1/3 చార్జీలు భరించలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన ప్రభుత్వం, ఆర్టీసీ సంస్థ కొద్దిమంది జర్నలిస్టులకు ఈ సదుపాయం కల్పించకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు ఎస్.కె. పాషా, ప్రసాద్, మోహన్ రావు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత సంఘం డైరెక్టర్ గా ఎన్నికైన ముశం హరిప్రసాద్ ను అభినందించిన కొప్పుల వేణారెడ్డి

**చేనేత రంగ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్ష**



సూర్యాపేట జులై 10; వుదయం ప్రతినిధి సూర్యాపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి.ని నూతనంగా ఎన్నికైన చేనేత పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ ముశం హరిప్రసాద్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొప్పుల వేణారెడ్డి ముశం హరిప్రసాద్ కి చేనేత పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్‌గా ఎన్నికైనందుకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఆయన తన పదవిలో విజయవంతంగా పనిచేసి చేనేత రంగ అభివృద్ధికి, చేనేత కార్మికుల సంక్షేమానికి విశేష సేవలందించాలని ఆకాంక్షించారు. చేనేత రంగ సమస్యల పరిష్కారం కోసం తన వంతు సహకారం అందిస్తానని ఈ సందర్భంగా కొప్పుల వేణారెడ్డి హామీ ఇచ్చారు.

## చిలుకూరు కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా రెండోసారి కీత వెంకటేశ్వర్లు ఎన్నిక. రిపోర్టర్ల ఆధ్వర్యంలో ఘన సన్మా నం



చిలుకూరు జూలై 10:( వుదయం) భారీ నీటి పారుదల శాఖ మంత్రి నల్లమద ఉత్తం కుమార్ రెడ్డి కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి అండ దండాలతో ఆయన దిశ నిర్దేశంలో చిలుకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కీత వెంకటేశ్వర్లు, మండల ప్రధాన పార్టీ కార్యదర్శిగా పిండ్రాతి హనుమంతరావు రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు , ఈ సందర్భంగా శుక్రవారం చిలుకూరు మండల రిపోర్టర్లు శాలువా కప్పి వారికి పూలమాలలు వేసి ఘనంగా తెలియజేశారు. ఈ సందర్భంగా, వారు మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారానికి ఆయన ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు, ఆయన నిస్వార్థ ప్రజా సేవను పార్టీ పట్ల ఉన్న అంకిత భవాని గుర్తించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మరోసారి మండల అధ్యక్ష బాధ్యతలను అప్పగించడం పట్ల కార్యకర్తలు పలువు సీనియర్ నాయకులకు ఆశాభావం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమం లో, చిలుకూరు మండల విలేకరులు కందుకూరి వంశీకృష్ణ ( జనం సాక్షి ) కాంపాటి శ్రీనివాసరావు, ( వుదయం ) షేక్ మేర సాహెబ్ ( మన ప్రజావాణి ) కృష్ణమూర్తి ( విజన్ ఆంధ్ర ) మల్లె పంగు ఉపేందర్( ప్రజాపక్షం) ముక్క వెంకన్న ( నేటి సాక్షి )రిపోర్టర్లు పాల్గొన్నారు,

# ఓటర్ల డిజిటలైజ్ ప్రక్రియ వేగవంతం చేయాలి




జయశంకర్ భూపాలపల్లి జులై 10(వుదయం జిల్లా ప్రతినిధి) ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న డిజిటలైజ్ ప్రక్రియ వేగవంతం చేయాలని భారత ఎన్నికల సంఘం డిప్యూటీ ఎన్నికల కమిషనర్ పవన్ కుమార్ శర్మ తెలిపారు. శుక్రవారం న్యూ ఢిల్లీ నుండి కార్యదర్శి నవీన్ కుమార్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భారత ఎన్నికల సంఘం డిప్యూటీ ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల జాబితాలో పారదర్శకత ప్రజాస్వామ్య బలోపేతానికి కీలకమని అన్నారు. ప్రతి ఎన్నికకు ముందు ఎన్నికల జాబితాను నవీకరించవలసిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని తెలిపారు. 18 సంవత్సరాల వయసు నుండి అర్హత కలిగిన ప్రతి భారత పౌరుడు, ఆయా నియోజకవర్గాలలో సాధారణ నివాసితులు అర్హులైన వారు ఓటరుగా నమోదు కావోచ్చని తెలిపారు. ఇంటింటి సర్వేలు, బూత్ స్థాయి అధికారుల పని తీరు, ఓటరు జాబితాలో పేర్ల నమోదు, తొలగింపు, సవరణ ప్రక్రియలను ఖచ్చితత్వంతో నిర్వహించాలని ఆదేశించారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా మిగిలిన ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసి ఈ నెల 24 తేదీ నాటికి డిజిటైజేషన్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ నిర్ణీత కాల వ్యవధిలో ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని, దేశ వ్యాప్తంగా గతంలో కూడా పలు మార్లు ప్రత్యేక సవరణ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఏ ఒక్క అర్హులైన పౌరుడు ఓటు హక్కు కోల్పోకుండా, అనర్హులు జాబితాలోకి చేరకుండా జిల్లా ఎన్నికల అధికారులు కఠిన చర్యలు చేపట్టాలని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారమ్ అందజేసిన ఓటర్లందరినీ ముసాయిదా జాబితాలో చేర్చడం జరుగుతుందని, విచారణ లేకుండా ఏ ఓటరు పేరును జాబితా నుండి తొలగించకూడదని తెలిపారు. దరఖాస్తుదారులకు తగిన విచారణ ద్వారా వారి అర్హతను ధృవీకరించిన అనంతరం తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. తుది జాబితా ప్రచురణ తర్వాత ఎవరైనా అసంతృప్తిగా ఉంటే జిల్లా మేజిస్ట్రేట్‌కు అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సవరణ ప్రక్రియలో భాగంగా పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ చేపట్టడం జరుగుతుందని, ఏ పోలింగ్ కేంద్రంలోనూ 1200 కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉండకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ రాష్ట్ర వ్యాప్తంగా 99.6 శాతం, డిజిటైజేషన్ ప్రక్రియ 21.94 శాతం పూర్తి అయ్యాయని, మిగిలిన ఫారాలు త్వరిత గతిన పంపిణీ పూర్తి చేసి డిజిటైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మ్యాపింగ్ చేసిన డాటా ఆధారంగా ఎన్యుమరేషన్ ఫారాలను సరిచూసుకొని డిజిటైజేషన్ ప్రక్రియను వేగవంతం చేస్తామని తెలిపారు. నియోజకవర్గంలో 99.52 శాతం ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ పూర్తి అయిందని, డిజిటలైజేషన్ 37.36 శాతం జరిగినట్లు తెలిపారు. ఈ నెల 24వ తేదీ వరకు పారదర్శకంగా డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి చేసేందుకు సహాయకులను నియమిస్తామని తెలిపారు. అలాగే మండల ప్రత్యేక అధికారులు తహసీల్దార్లు పర్యవేక్షణ చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిఆర్వో వసంత కుమారి, ఆర్డిఓ హరికృష్ణ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు విజయలక్ష్మి, అబ్బాస్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు సైనికుల పని చేయాలి



శాయంపేట 10 (వుదయం ప్రతినిధి) కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు ఈరోజు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల ఎస్సీ సెల్ నూతన కమిటీని ఎన్నుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త అర్హులైన నిరుపేదలకు అందించడంలో ముఖ్యపాత్ర పోషించాలన్నారు అనంతరం ఎస్సీ సెల్ మండల అధ్యక్షునిగా మారేపల్లి కట్టయ్య ఉపాధ్యక్షుడిగా కోకిల జగన్ ప్రధాన కార్యదర్శిగా ఆరె కమలాకర్ మరియు ఇతర కమిటీని ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు దుబాసి కృష్ణమూర్తి వైనాల కుమారస్వామి శానం కుమారస్వామి మామిడిపల్లి సాంబయ్య ప్రేమ్ సాగర్ సుకుమార్ శ్రీనివాస్ సాదయ్య బానోతు సుమన్ మారపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు

# మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ కూతురు ఆరూరి అక్షిత వెల్నెస్ సెంటర్ ప్రారంభోత్సవం లో పాల్గొన్న.. పర్వతగిరి బిఆర్ఎస్ పార్టీ నాయకులు



పర్వతగిరి, జులై 10 ( వుదయం ప్రతినిధి ): వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్ కూతురు ఆరూరి అక్షిత గారి వెల్నెస్ సెంటర్ హైదరాబాద్ లోని కోకాపేట ఏరియా లో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఏ ఏం సి డైరెక్టర్ లు బోయినపెల్లి యుగేందర్ రావు, పట్టపురం ఏకాంతం గౌడ్, మాజీ మండల రైతుబందు అధ్యక్షులు చిన్నపాక శ్రీనివాస్. మాజీ మండల పార్టీ అధ్యషులు , రంగు కుమార్ , మండల సీనియర్ నాయకులు చీమల బిక్షపతి , కాట్రోజ్ రాజు యాదవ్, బొట్ల మధు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మొరం రవాణా చేస్తున్న మూడు టిప్పర్లు సీజ్

హసన్‌పర్తి జూలై10 (వుదయం ప్రతినిధి): అనుమతులు లేకుండా అక్రమంగా గ్రావెల్ (మొరం) రవాణా చేస్తున్న మూడు టిప్పర్లను శుక్రవారం హసన్‌పర్తి పోలీసులు సీజ్ చేశారు. నల్లగట్టు వై జంక్షన్ వద్ద హెడ్ కానిస్టేబుల్ ఆర్. శంకరయ్య బృందం పెట్రోలింగ్ చేస్తుండగా, ఎల్కతుర్తి నుండి హన్మకొండకు అక్రమంగా మొరం తరలిస్తున్న ఈ వాహనాలు పట్టు బడ్డాయి. హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ ఎ. మహేందర్ ఆదేశాల మేరకు సబ్ ఇన్‌స్పెక్టర్ పి. గోవర్ధన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వాహన డ్రైవర్లు పి. రాజు, పి. శ్రీనివాస్, కె. కార్తీక్ లను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. అనుమతులు లేకుండా మొరాన్ని అక్రమంగా తరలిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్‌స్పెక్టర్ ఎ. మహేందర్ హెచ్చరించారు.

# నేడు పర్వతగిరి, వర్ధన్నపేట మండలంలో మిషన్ భగీరథ నీరు సరఫరాలో అంతరాయం

### పర్వతగిరి మిషన్ భగీరథ ఏఈఈ హరీష్

పర్వతగిరి , జులై 10 ( వుదయం ప్రతినిధి ): పర్వతగిరి, వర్ధన్నపేట గ్రామ సర్పంచులకు మరియు పంచాయతీ కార్యదర్శులందరికీ తెలియజేయడం ఏమనగా కరీంనగర్ ఇన్టేక్ వెల్ పంప్ సెట్స్ మరమత్తులు కారణంగా 11.07.2026 శనివారం పర్వతగిరి, వర్ధన్నపేట మండలంలోని అన్ని గ్రామాలకు మిషన్ భగీరథ బల్క్ వాటర్ సరఫరాకు ఆటంకం ఏర్పడింది, గ్రామ సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులందరికీ తెలియజేయడం జరుగుతుంది. కరీంనగర్ ఇన్టేక్ వెల్ పంప్ సెట్స్ మరమత్తులు కారణంగా 11.07.2026 శనివారం మిషన్ భగీరథ నీరు సరఫరా చేయలేక పోవుచున్నాము. ప్రత్యామ్నాయ నీటి సరఫరా ఏర్పాట్లు చేసుకోగలరని, తేది. 12.07.2026 ఆదివారం పునరుద్ధన జరుగును, కావున ప్రత్యామ్నాయ నీటి సరఫరా ఏర్పాట్లు చేసుని సహకరించగలరని ఏఈఈ హరీష్ మిషన్ భగీరథ ,పర్వతగిరి ఢ వర్ధన్నపేట తెలిపారు.

# పరకాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం: మాజీ కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్.



పరకాల జులై 10 (వుదయం ప్రతినిధి): పరకాల మున్సిపాలిటీ 14వ వార్డులో ఎఖఖీ×ణజ ప్రత్యేక నిధులతో రూ.1 కోట్లకు పైగా వ్యయంతో చేపట్టిన అంతర్గత డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణ పనులు 95 శాతం పూర్తయ్యాయని మాజీ కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్ తెలిపారు. గత మూడు దశాబ్దాలుగా కొనసాగుతున్న డ్రైనేజీ సమస్యను ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో నిధులు మంజూరై అభివృద్ధి పనులు వేగంగా పూర్తయ్యాయని పేర్కొన్నారు. పాత మసీదు గల్లీ సీసీ రోడ్డు సహా కీలక పనులు పూర్తి కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. 14వ వార్డు అభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి మాజీ కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అన్నారం షరీఫ్ యాకుబ్ షావలి దర్గా లో నిలువు దోపిడి పట్టించుకోని వక్స్ బోర్డ్ అధికారులు



పర్వతగిరి జులై 10 ( వుదయం ప్రతినిధి ) తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన వరంగల్ జిల్లాలోని పర్వతగిరి మండలంలోని అన్నారం షరీఫ్ యాకుబ్ షావలి దర్గాకు వచ్చే భక్తులు గత కొన్ని సంవత్సరాలుగా ఆనవాయితీగా తల ,కాళ్లు, పొట్ట ,చర్మం ,తీసుకొని వస్తుంటారు .రాగానే స్టాప్ తెచ్చిన మొక్కుబళ్ళు అప్పజెప్పగానే 300 టికెట్ ఇస్తున్నారు టికెట్ తీసుకొని దర్గా లోనికి వెళ్ళగానే గళ్ళ వద్ద ఉన్న సిబ్బంది తీసుకువచ్చిన ఫాతియా బేషన్ తీసుకొని 1,000 నుండి1,500 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు భక్తులు మేము అన్ని డబ్బులు ఇవ్వలేము అని అడగగా మీరు ఇస్తేనే ఫాతియా ఇస్తాము లేదంటే ఫాతియాఇవ్వకుండా వెళ్లిపోవాలి అని బెదిరిస్తున్నారు దీనితో భయభ్రాంతులకు గురి అయిన భక్తులు అడిగిన రూపాయలు ఇచ్చి ఫాతియా దర్గాలో అప్పగించి . కొబ్బరికాయలు కొట్టడానికి రాగా అక్కడ కొంతమంది కొబ్బరికాయ కొట్టాలంటే 50 రూపాయలు . కొబ్బరి చిప్ప ఇవ్వాలి డబ్బులు లేవు అంటే ఇక్కడ కొట్టకూడదు అని బెదిరిస్తున్నారు కొబ్బరికాయ టికెట్ వర్క్ బోర్డు కు ఇచ్చేవి700 సిబ్బంది అరాచకాలకుభక్తులు దర్గాకు రావాలంటేనే భయమేస్తుంది ఇటువంటి దోపిడీ మేము ఏ దర్గాలో చూడలేదు అని భక్తులు ఇలాంటి దోపిడీ జరగకుండా అరికట్టాలని అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

# బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ లో ఉద్యోగం సాధించిన మహాదేవపూర్ యువకుడు



మహాదేవపూర్ జులై 10(వుదయం ప్రతినిధి) మహదేవపూర్ మండల కేంద్రానికి చెందిన వేముల రఘు కుమార్ అనే యువకుడు బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ లో ఉద్యోగం సాధించాడు 2026 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ పరీక్షల్లో మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన వేముల రఘుకుమార్ పరీక్షలు వ్రాయగా శుక్రవారం కేంద్ర ప్రభుత్వం బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ ఫలితాలు విడుదల చేయడంతో వేముల రఘుకుమార్ బి ఆర్ ఓ శాఖలో ఏఈగా ఉద్యోగం సాధించారు దానితో మండలంలోని పలువురు నాయకులు, కుటుంబ సభ్యులతో పాటు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ రఘుకుమార్ ను అభినందించారు

# తెలంగాణ ఉద్యమకారులకు ఆహ్వానం జూలై 12న పరకాలలో సమావేశం



పరకాల జులై 10 (వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులందరూ జూలై 12న పరకాలలో నిర్వహించే సమావేశానికి హాజరుకావాలని పరకాల నామ్ పొలిటికల్ జేఏసీ చైర్మన్ డాక్టర్ సిరికొండ శ్రీనివాస చారి నిర్వాహకులు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు, పట్టణాలు, గ్రామాల ప్రజలు వీరోచితంగా పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేశారని పేర్కొన్నారు. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని పరకాల నియోజకవర్గంలో ఉద్యమం ఉధృతంగా సాగిందని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉద్యమకారుల గుర్తింపు కమిటీ ఈ నెల 17న ఉమ్మడి వరంగల్ జిల్లాలో డా. కేశవరావు ఆధ్వర్యంలో పర్యటించనున్న నేపథ్యంలో, కమిటీ ముందుంచాల్సిన డిమాండ్లు, సూచనలపై చర్చించేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జూలై 12, 2026 ఆదివారం ఉదయం 10 గంటలకు పరకాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలోని పెన్షనర్స్ అసోసియేషన్ భవనంలో జరిగే ఈ సమావేశానికి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న అన్ని వర్గాల ఉద్యమకారులు హాజరై తమ అభిప్రాయాలు, సూచనలు తెలియజేయాలని నిర్వాహకులు కోరారు.

# జల సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిది

### ప్రతి నీటి చుక్కనూ ఒడిసిపట్టి భావి తరాలకు నీటి కొరత రాకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జులై 10(వుదయం జిల్లా ప్రతినిధి) ?జల సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిదని, ప్రతి నీటి చుక్కనూ ఒడిసిపట్టి భావి తరాలకు నీటి కొరత రాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.?కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలశక్తి అభియాన్ 3.0 లో భాగంగా, జిల్లాలో ఈ నెల 6 వ తేదీ నుండి ఆగస్టు 5వ తేదీ వరకు నిర్వహిస్తున్న క్యాచ్ ది రెయిన్ నెల రోజుల ఇంటెన్సివ్ క్యాంపెయిన్‌ను విజయవంతం చేయాలన్న అంశంపై మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఐడిఓసి కార్యాలయంలో జాతీయ జల మిషన్ జల ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ క్యాంపెయిన్ పురోగతిని ప్రధానమంత్రి కార్యాలయం ప్రతిరోజూ పర్యవేక్షిస్తోందని, కావున అధికారులు సమన్వయంతో పనిచేస్తూ క్షేత్రస్థాయిలో నీటి సంరక్షణపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. ఇందులో భాగంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రభుత్వేతర కార్యాలయాలు,విద్యాసంస్థలు, మున్సిపాలిటీ, అన్ని గ్రామ పంచాయతీలలో ప్రజలందరితో నీటి సంరక్షణపై జల ప్రతిజ్ఞ చేయించాలని ఆయన స్పష్టం చేశారు.?ఈ సందర్భంగా జాతీయ జల మిషన్ రూపొందించిన జల ప్రతిజ్ఞ ముఖ్య ఉద్దేశాలను కలెక్టర్ వివరించారు. ప్రతి ఒక్కరూ నీటిని ఆదా చేస్తూ, దానిని అత్యంత ప్రామాణికమైనదిగా భావించి పొదుపుగా వినియోగించాలని సూచించారు. కురిసే ప్రతి వర్షపు చుక్కను పరిరక్షించేలా క్యాచ్ ద రెయిన్ కార్యక్రమానికి నీటి నిల్వలు పెంచేందుకు ఇంకుడు గుంతలు, ఫామ్ పాండ్స్, పంట గుంతలు నిర్మాణాలను చేపట్టాలని తెలిపారు. వీటి వివరాలను విధిగా జేఎస్ జెబి 3.0 పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. నీటిని ఒక అమూల్యమైన సంపదగా భావించి, మన కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు పొరుగువారిని కూడా నీటిని వృధా చేయకుండా ఉండేలా అవగాహన కల్పించాలని సూచించారు. నీటి సంరక్షణ చర్యలు చేపట్టి భావి తరాలకు నీటి కొరత రాకుండా చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన స్పష్టం చేశారు. జాతీయ జల మిషన్ లక్ష్యం నెరవేరాలంటే మనమంతా బాధ్యతగా జల సంరక్షణ ఉద్యమాన్ని ఒక ప్రజా ఉద్యమంగా చేపట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. మున్సిపల్, గ్రామీణ ప్రాంతాల్లో బ్యానర్లు, వాల్ పెయింటింగ్స్ ద్వారా ప్రచారం కల్పించడంతో పాటు, మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు. అనంతరం జలసిరి ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం పై రైతులకు శిక్షణ




హసన్ పర్తి జూలై10 (వుదయం ప్రతినిధి): నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ (ఎన్ఎంఫ్) పథకం కింద మడిపల్లి రైతు వేదికలో రైతులకు ప్రకృతి వ్యవసాయం పై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. హనుమ కొండ జిల్లా హసన్ పర్తి మండలం మడిపల్లి గ్రామరైతు వేదికలో జయగిరి, లక్నవరం, మడిపల్లి రెవెన్యూ గ్రామరైతు లకు ప్రకృతి వ్యవసాయం చేసే పద్ధతులు, సూత్రాలు, విధానాలు, సేంద్రీయ ఎరువులు సేంద్రీయ పురుగు మందుల తయారీ, వాటి వినియోగ విధానాల పై రైతులకు సమగ్ర అవగాహన కల్పించారు.

ఈ శిక్షణకు ప్రకృతి వ్యవసాయంలో 15 సంవత్సరాల అనుభవం కలిగిన రిసోర్స్ పర్సన్ కె.రఘు శిక్షణ అందించారు. ఆయన ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే ప్రయోజనాలు, వ్యయనియంత్రణ, నేల ఆరోగ్య పరిరక్షణ నాణ్యమైన దిగుబడుల సాధన పై రైతులకు వివరించారు. అలగే తను స్వయంగా తయారు చేసిన నీమస్త్రశీ, బ్రహ్మాస్త్రం, పంచగవ్య వావిలకు కషాయం, అగ్ని అస్త్రం, వేస్ట్ డికంపోజర్, దశపర్తి కషాయం తీసుకొని వచ్చి వాటి తయారీ విధానం వాటి వల్ల కలిగే లాభాలు గురించి వివరించారు. ఈ పథకం కింద 125 మంది రైతులు ఎంపిక కాగా అందులో 50 మంది రైతులకు శిక్షణ అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అడ్లూరి అనురాధ, వ్యవసాయ విస్తరణ అధికారి సుమన్, జయగిరి సిఆర్పి రమ్య, మడిపల్లి సిఆర్పి రవళి, జయగిరి గ్రామరైతులు, గట్టుస్వామి, రాజ్ కుమార్, రేణుకుంట్ల మోహన్, కదిపికొండ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పరకాలలో విజయవంతమైన విద్యాసంస్థల బంద్: ఎస్ఎఫ్ఐ



పరకాల జులై 10 (వుదయం ప్రతినిధి) పరకాల పట్టణంలో రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఇచ్చిన విద్యాసంస్థల బంద్ పిలుపు విజయవంతమైందని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ విద్యాసంస్థలు, పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు బంద్‌కు సహకరించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాలలు ప్రారంభమై చాలా రోజులు గడిచినా విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు అందలేదని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని, సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్, జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ హేమంత్, ఇస్మాయిల్, పట్టణ కార్యదర్శి సాయితేజ, విక్కీ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైడే--ఫ్రైడే కార్యక్రమంలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు



మునగాల, జూలై 11 (వుదయం): మునగాల మండలం నారాయణగూడ గ్రామంలో డ్రైడే--ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా గ్రామంలో దోమల నివారణ చర్యలు చేపట్టారు. గ్రామంలోని నీరు నిల్వ ఉన్న ప్రాంతాలు, దోమలు అధికంగా ఉన్న ప్రదేశాలను పరిశీలించి, దోమల వ్యాప్తిని అరికట్టేందుకు టెమిఫాస్ స్ప్రేను గ్రామ సర్పంచ్ కాంపాటి వెంకటేశ్వర్లు స్వయంగా పర్యవేక్షిస్తూ స్ప్రే చేయించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్మగ్లర్ల గొడ్డలి వేటుకు భారీ టేకు వృక్షం నేలకొరిగింది..

**అప్రమత్తమైన అటవీ శాఖతో మరింత నష్టం తప్పింది**



చర్ల, జూలై 10: (వుదయం ప్రతినిధి) చర్ల అటవీ పరిధిలోని గీసరెల్లి బీట్‌లో స్మగ్లర్ల గొడ్డలి వేటుకు ఓ భారీ టేకు వృక్షం నేలకొరిగిన ఘటన కలకలం రేపింది. అయితే, అటవీ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించడంతో మరింత నరికివేత జరగకుండా అడ్డుకున్నారని ఎఫ్ఆర్వో రంజిత్ తెలిపారు . సంఘటనపై ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేసి బాధ్యుల కోసం గాలింపు చర్యలు ప్రారంభించినట్లు అటవీ శాఖ అధికారి వెల్లడించింది. అటవీ శాఖ తెలిపిన వివరాల ప్రకారం, సాధారణ గస్తీ (పెరాంబులేషన్) నిర్వహిస్తున్న సిబ్బందికి అక్రమ నరికివేత ప్రయత్నాన్ని గుర్తించడం జరిగిందని ఎఫ్ఆర్వో తెలిపారు . వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని తదుపరి నరికివేతను అడ్డుకుని, అక్కడ ఉన్న టేకు కలపను స్వాధీనం చేసుకుని అటవీ కార్యాలయానికి తరలించారని తెలిపిన రంజిత. ఈ ఘటనకు పాల్పడిన వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఇటీవల చర్ల అటవీ పరిధిలో కొత్త సిబ్బంది విధుల్లో చేరిన నేపథ్యంలో టేకు ప్లాంటేషన్ల రక్షణపై మరింత దృష్టి సారించినట్లు ఈ సందర్భంగా తెలిపారు . గస్తీ, పర్యవేక్షణ, పెరాంబులేషన్‌ను మరింత కట్టుదిట్టం చేసి అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఆమె వెల్లడించారు. అటవీ సంపద పరిరక్షణలో అహర్నిశలు కృషి చేస్తున్న అటవీ సిబ్బందికి ప్రజలు, మీడియా సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే సమీప అటవీ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ఇదిలా ఉండగా, అటవీ ప్రాంతాల్లో అధికారులు పక్కా పర్యవేక్షణ, నిరంతర నిఘా కొనసాగిస్తేనే ఇలాంటి అక్రమ టేకు నరికివేతలను పూర్తిగా అరికట్టవచ్చని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. స్మగ్లర్లపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు అటవీ ప్రాంతాల్లో గస్తీని మరింత పెంచాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# రెండేళ్లలో ప్రతి రైతుకూ మ్యాప్‌తో కూడిన 'భూదార్'!



ఖమ్మం వుదయం బ్యూరో జూలై 10 చింతకాని: "భూభారతి కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో భూ రికార్డుల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టాం. రాబోయే రెండేళ్లలో రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి భూమినీ సర్వే చేసి, సాగులో ఉన్న ప్రతి రైతుకు మ్యాప్‌తో కూడిన 'భూదార్' కార్డును అందజేస్తాం" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. చింతకాని మండలం జగన్నాథపురం వద్ద రాష్ట్ర రైతాంగానికి రూ.9 వేల కోట్ల 'రైతు భరోసా' నిధులను జమ చేసిన సందర్భంగా నిర్వహించిన చారిత్రాత్మక 'రైతు ఆశీర్వాద సభ'లో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ , పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్న ఈ వేదికపై మంత్రి పొంగులేటి భూ సంస్కరణలతో పాటు ప్రభుత్వ ప్రగతిని వివరించారు. - ముల్లుగమాడ్‌లో పైలట్ ప్రాజెక్ట్ సక్సెస్! ఇప్పటికే ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో భూభారతి పనులు శరవేగంగా జరుగుతున్నాయని మంత్రి పొంగులేటి తెలిపారు. పైలట్ ప్రాజెక్ట్ కింద మధిర నియోజకవర్గంలోని ముల్లుగమాడ్ రెవెన్యూ గ్రామంలో సర్వే పూర్తి చేసి, సుమారు 476 మంది రైతులకు మ్యాప్‌లతో కూడిన భూదార్ కార్డులను సిద్ధం చేశామన్నారు. ఈ సభా వేదికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా రైతులకు ఈ కార్డులను పంపిణీ చేయడం జరిగిందని, రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా అందరికీ ఇదే పద్ధతిలో కార్డులు ఇస్తామని మంత్రి ప్రకటించారు. - నిరుద్యోగులకు వరం... మహిళలకు అండ! ఈ రెండున్నర ఏళ్లలోనే సుమారు కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే దృఢ సంకల్పంతో మహిళా సంఘాలకు రూ.63 వేల కోట్లను సున్నా వడ్డీకే అందించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని మంత్రి కొనియాడారు. నిరుద్యోగ యువతను ఆదుకునేందుకు మొదటి రెండేళ్లలోనే రికార్డు స్థాయిలో 71 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని, రాబోయే కొద్ది రోజుల్లోనే మరో 17 వేల నుంచి 20 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వబోతున్నామని సగర్వంగా ప్రకటించారు. - అవినీతి పిల్లర్లపై కాళేశ్వరం...! ప్రస్తుత ప్రజా ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితం కాలేదని, చేతల్లో చూపిస్తోందని మంత్రి అన్నారు. గత పాలకులు తాము చేసిన తప్పులను, అబద్ధాలను ఈ ప్రభుత్వంపై రుద్దాలని చూస్తున్నారని మండిపడ్డారు. "ఎన్నికల ముందే చెప్పాం... కాళేశ్వరం ప్రాజెక్టులోని ప్రతి పిల్లర్‌లోనూ అవినీతి కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని. ఇవాళ అదే నిజమైంది" అని విమర్శించారు. నీటిపారుదల శాఖపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు హాస్యాస్పదంగా ఉన్నాయని, అబద్ధాల ప్రచారం మానుకోకపోతే ప్రజలు రాబోయే రోజుల్లోనూ తగిన బుద్ధి చెప్పడం ఖాయమని? హెచ్చరించారు. - పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లే లక్ష్యం! అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు అందించడమే రేవంత్ అన్న నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రభుత్వం ఇళ్ల స్థలాల పంపిణీకి సంబంధించి రెండవ విడత పూర్తి చేసిందని, రాబోయే రోజుల్లో మిగిలిన విడతలను కూడా శరవేగంగా పూర్తి చేసి లబ్ధిదారులకు ఇళ్లు అందజేస్తామని హామీ ఇచ్చారు.

## 16.9 కోట్లతో కోదాడ బస్టాండ్, బస్ డిపో ఆధునికీకరణ పనుల శంకుస్థాపనకు ఏర్పాట్లు



కోదాడ జూలై 10(వుదయం) రూ.16.9 కోట్ల వ్యయంతో కోదాడ బస్టాండ్, బస్ డిపో ఆధునికీకరణ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి ఆర్టీసీ ఉన్నతాధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు చేపట్టిన ఏర్పాట్లను సమీక్షించి, అవసరమైన సూచనలు చేశారు. ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవేటి రామారావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్, క్యాంపు కార్యాలయ సిబ్బంది, ఆర్టీసీ డిపో మేనేజర్‌తో పాటు ఆర్టీసీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రైతు ఆశీర్వాద మహాసభకు మునిసిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత ఆధ్వర్యంలో భారీగా తరలిన రైతులు.



మధిర, జూలై 10, వుదయం ప్రతినిధి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు ఆశీర్వాద మహాసభలో పాల్గొనేందుకు మధిర మున్సిపాలిటీ పరిధిలోని ఇల్లందలపాడు గ్రామం నుండి రైతులు పెద్ద ఎత్తున చింతకాని మండలంలో జగన్నాథపురానికి తరలివెళ్లారు. ఈ కార్యక్రమం కోసం ఏర్పాటు చేసిన బస్సులను మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ,రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాలు,రైతు ఆశీర్వాద సభ ప్రాముఖ్యతనువివరించారు. రైతులందరూ ఐక్యంగా ఉండి, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సామినేని రామనాథం,సూర్యదేవర కోటేశ్వరరావు,రాధాకుమార్,సురేష్,గుర్రం మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవ్యాలయంలో అన్నప్రసాద వితరణ.



మధిర జూలై 10, వుదయం ప్రతినిధి: మధిర శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవ్యాలయంలో ప్రతి శుక్రవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవ్యాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో దాతల ఆర్థిక సహకారంతో అన్నప్రసాద వితరణ ఏర్పాటుచేయడంజరుగుతుంది.చెడే స్వాతి పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమంనకు ఆర్థిక సహకారం అందించారు.అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న అన్నదాత చెడే కృష్ణ మాట్లాడుతూ అన్నిదానాలలో కెల్లా అన్నదానం మిన్న అని,అన్నం పరబ్రహ్మ స్వరూపమని ప్రతి ఒక్కరూ పుట్టినరోజు,పెళ్లిరోజుల సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటుచేయాలని,అన్నదాతలు ప్రోత్సహించాలని కోరారు.శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవ్యాలయంలో ప్రతి శుక్రవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల దేవాలయ కమిటీని అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మేరా యువ భారత్ సమన్వయ కమిటీ ఏర్పాటు



మేరా యువ భారత్ జిల్లా సమన్వయ కమిటీని ఏర్పాటు చేశారు. శుక్రవారం నాడు డి వై ఎస్ ఓ అక్బర్ అలీ అధ్యక్షతన కలెక్టరేట్లో జిల్లా అడ్వైజర్ కమిటీ, జిల్లా సమన్వయం కమిటీ, యాక్షన్ పాన్కు 2026-27 సంబంధించిన సమావేశం నిర్వహించారు. గత సంవత్సరం జరిగిన కార్యక్రమాలు, ప్రస్తుతం నిర్వహించాల్సిన వాటిపై చర్చించారు. మై భారత్ ఇన్టెన్సివ్ రిజిస్ట్రేషన్ డ్రైవ్ పోస్టర్ను డి వై ఎస్ ఓ సమక్షంలో ఆవిష్కరించారు. ఇందులో ఉన్న క్యూఆర్ కోడ్ ద్వారా జిల్లా యువత పోర్టల్లో అధిక మొత్తంలో రిజిస్ట్రేషన్ కావాలని తెలిపారు. జిల్లా యూత్ ఆఫీసర్ గౌతమ్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ వెంకటరమణారెడ్డి, అకౌంట్స్ ప్రోగ్రాం అసిస్టెంట్ భాను చందర్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి దసరు కళాశాల ప్రిన్సిపల్స్ ఘనశ్యం, పద్మ, ఉపేందర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ గోలి అమరేందర్ రెడ్డి, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కరుణాకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ యూత్ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పర్వతగిరి కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం ఇంటర్ లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినిలకు సత్కారం:

**చదువే మన జీవితాలను మార్చగల ఆయుధం**

**స్వేరోస్ ఆధ్వర్యం లో జరిగిన ఇంటర్ టాపర్స్ సన్మాన కార్యక్రమంలో యం ఈ ఓ బిక్షపతి**



పర్వతగిరి, జులై 10 ( వుదయం ప్రతినిధి ): స్వేరోస్ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పర్వతగిరి కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం పర్వతగిరి లో ఇంటర్ లో అత్యధిక మార్పులు సాధించిన విద్యార్థినిలకు సత్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ నాజియా సల్మా అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిలుగా పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి ఏ. బిక్షపతి , పర్వతగిరి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ కే నవీన్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవితాలను మార్చగల ఏకైక ఆయుధం చదివే అని ఎన్ని ఆటంకాలు ఎదురైనా అమ్మాయిలు ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని అన్నారు. స్వేరోస్ వరంగల్ జిల్లా నాయకులు గారే జయరాజ్ తేజస్విని లు మాట్లాడుతూ అమ్మాయిలు చదువులో ముందుండాలనీ అలాంటి వారికి ప్రోత్సాహకాన్ని అందించడంలో స్వేరో నెట్వర్క్ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన ఎన్ సీసీ,ఆర్ డీసీ క్యాడేట్ భార్గవి మాట్లాడుతూ ఆత్మ విశ్వాసం కలిగి ఉండాలని, భయం విడాలని, క్రమశిక్షణతో మెలగాలని విద్యార్థినిలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఇంటర్ ఏం ఎల్ టీ గ్రూప్ లో అత్యధిక మార్కులు సాధించిన కల్పన, వైష్ణవి, లాస్య లను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఇంటర్ విద్యార్థినిలకు అవసరమైన 6 వేల రూపాయల విలువగలిగిన రెండు వైట్ బోర్డులను పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి ఏ. బిక్షపతి అందించారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి ఉన్నత పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు పాక రమేష్ బాబు , కేజీబీవీ సీ ఆర్ టి లు సునీత , శోభా , రజిత గారు, శిరీష్ గారు ,స్వప్న విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడిపై పెరుగుతున్న నమ్మకం.. 150 నూతన అడ్మిషన్లు




కోదాడ, జూలై 10(వుదయం) పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, కోదాడలో ఈ విద్యా సంవత్సరానికి నూతన అడ్మిషన్లు 150కు చేరాయి. ఈ సందర్భంగా ఎంఈఓ ఎండి. సలీం షరీఫ్ మాట్లాడుతూ, గత ఏడాది ఎస్ఎస్‌సీ ఫలితాలు, నాణ్యమైన బోధన, డిజిటల్--ఏఐ విద్య, మెరుగైన వసతులు, ఉపాధ్యాయుల కృషి వల్ల ప్రభుత్వ పాఠశాలపై తల్లిదండ్రుల నమ్మకం పెరిగిందన్నారు. రానున్న రోజుల్లో మరింత మెరుగైన ఫలితాలు సాధించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు మార్కండేయ, ఉపాధ్యాయులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# ఎయిడ్స్ సోకినవారు భయపడకుండా క్రమం



తప్పకుండా మందులు వాడాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. గతంలో ఎయిడ్స్ వ్యాధి సోకినవారు చనిపోయేవారని, కానీ ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానంలో వచ్చిన మార్పులు,మెరుగైన వైద్య చికిత్సలతో పరిస్థితులు మెరుగయ్యాయని తెలిపారు. శుక్రవారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలోని రెడ్ క్రాస్ సొసైటీలో నేస్తం సొసైటీ ఆధ్వర్యంలో హెల్పింగ్ హాండ్స్ వైజాగ్ మరియు దాతల సహకారంతో హెచ్ఐవి తో సోకిన విద్యార్థులకు నోటు పుస్తకాలు బ్యాగులను పంపిణీ చేశారు. ఎయిడ్స్ వచ్చిన వారిని ముట్టుకున్న హెచ్ఐవి రాదని, అది అపోహని మాత్రమే అని కలెక్టర్ అన్నారు. సమాజంలో ఎయిడ్స్ పై వచ్చిన అవగాహనతో పరిస్థితుల్లో ఎంతో మార్పు వచ్చిందని, అయితే ఎయిడ్స్ సోకిన వారు ఇతరులకు సోకకుండా క్రమం తప్పకుండా మందులు వాడాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ప్రభుత్వం తరపున హెచ్ఐవి పట్ల అవగాహన కల్పిస్తున్నామని,అంతేకాక వ్యాధి సోకిన వారికి చికిత్స తో పాటు,ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో నేస్తం సొసైటీ ఫౌండర్ వెంకన్న, జిజిహెచ్ డిప్యూటీ సూపరింటిండెంట్ నగేష్,ఏ ఆర్ సెంటర్ హెచ్ ఓ డి డాక్టర్ స్వరూప రాణి, డెర్మటాలజీ హెచ్ ఓ డి డాక్టర్ నరసింహారావు నేత, ఎన్సిడి ప్రాజెక్టు ఆఫీసర్ జమీర్, డాక్టర్ మల్లిక, జలీల్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వేంసూరు మండలం నుంచి రైతు ఆశీర్వాద సభకు తరలిన ప్రజలు



సత్తుపల్లి జూలై 10 ( వుదయం ప్రతినిధి) ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురంలో రైతు ఆశీర్వాద సభకు కందుకూరు జయలక్ష్మి పురం భీమవరం వైయస్ బంజర లచ్చన గూడెం మర్లపాడు కేజీ మల్యాల శంభుని గూడెం లింగపాలెం భరణి పాడు తదితర గ్రామాల నుంచి ప్రజలు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్తుపల్లి ఆధ్వర్యంలో తరలి వెళ్లారు . ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ పుచ్చకాయల సోమిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాస్ర చంద్రశేఖర్ రెడ్డి సర్పంచులు గడిపర్తి శ్రీనివాసరావు రంగారెడ్డి కారుమంచి రజిని ప్రసాదు, ఫక్రుద్దీన్ నాయకులు భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మండపాటి రాఘవరెడ్డి సొసైటీ చైర్మన్ కూరపాటి శ్రీనివాసరావు నాని ఎర్ర సత్యం ఏఎంసి వైస్ చైర్మన్ గొర్ల వెంకటప్ప రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ఏఎన్ఎం నాగమణికి ఘన వీడ్కోలు



మునగాల జులై 11 (వుదయం):- మునగాల మండలం కలకోవ గ్రామంలో సుదీర్ఘంగా 11 సంవత్సరాల పాటు ఏఎన్ఎంగా సేవలందించిన నాగమణికి బదిలీపై ఆకుపాముల గ్రామానికి వెళ్లనున్న సందర్భంగా గ్రామస్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మండవ వెంకటాద్రి, ఉప సర్పంచ్, గ్రామ పెద్దలు మాట్లాడుతూ నాగమణి గ్రామ ప్రజలకు అందించిన ఆరోగ్య సేవలను కొనియాడారు. ఆమె సేవలను గుర్తుగా శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మెడిసిన మెట్ల నరసమ్మ, ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, తదితరులు పాల్గొని నాగమణికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# బాధిత కుటుంబాలకు అండగా ప్రభుత్వం: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

### కారుణ్య నియామక పత్రాలు అందజేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



సూర్యాపేట జులై 10; వుదయం ప్రతినిధి విధి నిర్వహణలో ఉండగా మరణించిన ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలకు అండగా ఉంటామని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పునరుద్ఘాటించారు. రెవెన్యూ శాఖలో కారుణ్య నియామకాల కింద ఎంపికైన ముగ్గురు అభ్యర్థులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. బాధిత కుటుంబాల్లో వెలుగులు చనిపోయిన ఉద్యోగుల వారసులకు అర్హతను బట్టి జూనియర్ అసిస్టెంట్లుగా, ఆఫీస్ సబార్డినేట్లుగా నియమిస్తూ ప్రభుత్వం ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కుటుంబ పెద్దను కోల్పోయి ఇబ్బందుల్లో ఉన్న వారికి ఈ ఉద్యోగాల ద్వారా భరోసా లభిస్తుందని ఆకాంక్షించారు. బాధ్యతాయుతంగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని అభ్యర్థులకు సూచించారు. ఉద్యోగ అవకాశం కల్పించినందుకు లబ్ధిదారులు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి, ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ దిష్టిబొమ్మ దహనం



చిలుకూరు జూలై 10: ( వుదయం ) మండల కేంద్రంలోని శుక్రవారం కోదాడ జడ్చర్ల రహదారిపై కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ దిష్టి బొమ్మను మండల పార్టీ అధ్యక్షులు కిత వెంకన్న, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పిండప్రి హనుమంతరావు ఆధ్వర్యంలో, కాంగ్రెస్ కార్యకర్తలు కలిసి మాజీ ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం చేశారు, ఈ సందర్భంగా, వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పై అధికారులపై బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన దిగజారుడు వ్యాఖ్యాలను మండల కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తుంది, అధికారం కోల్పోయిన దిగ్బంధంలో ఉన్న ఆయన ఇలాంటి చౌకబారు ఆరోపణలు చేయడం అస్యస్పందం వ్యాఖ్యానం చేయడం పట్ల. రైతులపై మొసలి కన్నీరు. ప్రకృతి సహకరించాక వర్షాలు పడకపోతే దాని ప్రభుత్వానికి ఆపాదించడం విడ్డూరం. ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేస్తూ. రైతు పక్షపాతినాని కాంగ్రెస్ ప్రభుత్వం నిరూపించుకుంది అని అన్నారు. ఇది కక్ష సాధింపు కాదు చట్ట పరమైన చర్యలే, గత ప్రభుత్వంలో లాగా ఇష్టారాజ్యంగా అక్రమాలు చేస్తే పోలీసులు చూస్తూ ఊరుకోరు, పోలీసులు చట్టం పరంగా తీసుకునే చర్యలను కక్ష తప్పు చేసిన వారిని వెనక్కి వేసుకొని రావడమే, గంజాయి బీఆర్ఎస్ పాపమే,, కోదాడలో గంజాయి సంస్కృతిని పెంచి పోషించింది గత పాలకులే, ఈరోజు ఆ మహమ్మారిని కాంగ్రెస్ ప్రభుత్వం ఉక్కు పాదంతో అలసివేస్తుంది బీఆర్ఎస్ నాయకులు ఇప్పటికైనా ఇలాంటి అసత్య ఆరోపణలు మానుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారు అని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో, యడవల్లి పుల్లారావు, అలస కాని వెంకటయ్య, యూత్ అధ్యక్షులు కందుకూరి రాకేష్, మల్లెపంగు చిరంజీవి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

# సర్వీసు ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలి




చర్ల, జూలై 10: (వుదయం ప్రతినిధి) సర్వీసులో కొనసాగుతున్న ఉపాధ్యాయులకు టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) నుంచి మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వం లేదా న్యాయస్థానం తగిన నిర్ణయం తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు కోరారు. ఇప్పటికే అనేక అర్హత పరీక్షలు పూర్తి చేసి, సంవత్సరాలుగా విద్యార్థులకు బోధన చేస్తున్న ఉపాధ్యాయులను మళ్లీ టెట్ పరీక్ష రాయాలని నిర్బంధించడం వల్ల వారు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు. తాతారావు తెలిపిన ప్రకారం, 1984 వరకు ఇంటర్మీడియట్ మార్కుల ఆధారంగా ఉపాధ్యాయులను ఎంపిక చేసి తర్వాత శిక్షణ ఇచ్చేవారని తెలిపారు. అనంతరం 1985లో ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఉపాధ్యాయ శిక్షణ కోసం ప్రవేశ పరీక్షను ప్రవేశపెట్టి, అర్హులైన వారికి శిక్షణ అందించారని గుర్తు చేశారు. శిక్షణ పూర్తి చేసిన తర్వాత కూడా డీఎస్సీ పరీక్ష నిర్వహించి, ప్రతిభ ఆధారంగా ఉద్యోగాలు కల్పించారని చెప్పారు. ఉద్యోగంలో చేరిన తర్వాత కూడా పదోన్నతులు, ఇంక్రిమెంట్ల కోసం శాఖాపరమైన పరీక్షలు రాయాల్సి వస్తోందని, ఇన్ని అర్హతలు సాధించి సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను ఇప్పుడు టెట్ రాయాలని చెప్పడం న్యాయసమ్మతం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా 55--56 సంవత్సరాల వయస్సు దాటిన ఉపాధ్యాయులు, కుటుంబ బాధ్యతలు, పాఠశాల నిర్వహణ, విద్యార్థుల బోధన వంటి బాధ్యతల మధ్య మరోసారి పరీక్షలకు సిద్ధం కావడం చాలా కష్టమని పేర్కొన్నారు. మరో ఐదేళ్లలో పదవీ విరమణ చేసే ఉపాధ్యాయులకు టెట్ తప్పనిసరి చేయడం వల్ల ప్రయోజనం కంటే ఇబ్బందులే ఎక్కువగా ఉంటాయని అన్నారు. అదే సమయంలో బీఈడ్, టిటీసీ వంటి కోర్సులు పూర్తి చేసి, శిక్షణలో ఉత్తీర్ణులైన అనేక మంది నిరుద్యోగ యువత టెట్ అర్హత లేక ఉద్యోగాలకు దూరమవుతున్న పరిస్థితి కూడా ఉందని ప్రస్తావించారు. అయితే టెట్‌ను పూర్తిగా రద్దు చేయాలని తమ డిమాండ్ కాదని, కొత్తగా ఉద్యోగాల్లో చేరే వారికి టెట్ కొనసాగించవచ్చు కానీ ఇప్పటికే సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు మాత్రం మినహాయింపు ఇవ్వాలని కోరుతున్నామని స్పష్టం చేశారు. ఇతర ప్రభుత్వ శాఖలైన రెవెన్యూ, పోలీస్, అటవీ తదితర విభాగాల్లో ఉద్యోగంలో చేరిన తర్వాత ఇలాంటి అర్హత పరీక్షలు ఉండవని, ఉపాధ్యాయుల విషయంలో మాత్రమే ఈ విధానం అమలు చేయడం సమానత్వ సూత్రానికి విరుద్ధంగా కనిపిస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు ఈ నేపథ్యంలో ప్రభుత్వం, ఉపాధ్యాయ సంఘాలు, న్యాయ నిపుణులతో చర్చించి, విద్యా ప్రమాణాలు దెబ్బతినకుండా సర్వీసు ఉపాధ్యాయుల ప్రయోజనాలను కూడా కాపాడేలా సమతుల్య నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

# ఓటర్ల జాబితా డిజిటలీకరణ వేగవంతం చేయాలి

### ప్రత్యేక సమగ్ర సవరణను గడువులోగా పూర్తి చేయాలి

### భారత ఎన్నికల సంఘం డిప్యూటీ ఎన్నికల కమిషనర్ పవన్ కుమార్ శర్మ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 10 (వుదయం ప్రతినిధి) ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న డిజిటలీకరణ ప్రక్రియను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని భారత ఎన్నికల సంఘం డిప్యూటీ ఎన్నికల కమిషనర్ పవన్ కుమార్ శర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం న్యూ ఢిల్లీ నుంచి ఎన్నికల సంఘం కార్యదర్శి నవీన్ కుమార్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన, తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లతో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిని సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఐడీఓసీ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం ఉప కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ శర్మ మాట్లాడుతూ ఎన్నికల జాబితాలో పారదర్శకత ప్రజాస్వామ్య బలోపేతానికి అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రతి ఎన్నికకు ముందు ఓటర్ల జాబితాను నవీకరించడం ఎన్నికల సంఘం రాజ్యాంగబద్ధ బాధ్యత అని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి భారత పౌరుడు, సంబంధిత నియోజకవర్గంలో సాధారణ నివాసితుడై, చట్టపరంగా అనర్హుడు కాకపోతే ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఇంటింటి సర్వేలు, బూత్ స్థాయి అధికారుల పనితీరు, పేర్ల నమోదు, తొలగింపు, సవరణ ప్రక్రియలను అత్యంత ఖచ్చితత్వంతో నిర్వహించాలని సూచించారు. మిగిలిన ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీని వెంటనే పూర్తి చేసి, ఈ నెల 24వ తేదీలోపు డిజిటలీకరణ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగిస్తూ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని, గతంలో కూడా దేశవ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. ఏ అర్హుడూ ఓటు హక్కు కోల్పోకుండా, అనర్హులు జాబితాలోకి చేరకుండా జిల్లా ఎన్నికల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఎన్యుమరేషన్ ఫారం సమర్పించిన ప్రతి ఓటరిని ముసాయిదా జాబితాలో చేర్చుతామని, సరైన విచారణ లేకుండా ఏ ఒక్కరి పేరును కూడా జాబితా నుంచి తొలగించరాదని స్పష్టం చేశారు. దరఖాస్తుదారుల అర్హతను పూర్తిస్థాయిలో పరిశీలించిన అనంతరమే తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. తుది జాబితా ప్రచురణ తర్వాత అసంతృప్తి ఉన్నవారు జిల్లా మేజిస్ట్రేట్‌కు అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుందని వివరించారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణలో భాగంగా ఏ కేంద్రంలోనూ 1,200 మందికి మించి ఓటర్లు ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ 99.6 శాతం పూర్తైందని, డిజిటలీకరణ ప్రక్రియ 21.94 శాతం పూర్తయిందని తెలిపారు. మిగిలిన ఫారాల పంపిణీని శుక్రవారమే పూర్తి చేసి, డిజిటలీకరణను మరింత వేగవంతం చేస్తామని వెల్లడించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఇల్లందు ఎన్నికల నమోదు అధికారి రవీంద్రనాథ్, కొత్తగూడెం తహసీల్దార్ పుల్లయ్య, మణుగూరు తహసీల్దార్ నరేష్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రంగప్రసాద్, డీఎంఎల్టీ సాయికృష్ణ, పినపాక ఎన్నికల విభాగం డీటీ అనూష, ఎన్నికల విభాగం సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఆశీర్వాద సభకు కౌన్సిలర్ రంగా రూప ఆధ్వర్యంలో భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు.





మధిర, జూలై 10, వుదయం ప్రతినిధి: చింతకాని మండలం జగన్నాథపురంలో నిర్వహించిన రైతు ఆశీర్వాద సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు ముఖ్య అతిథులుగా విచ్చేయనున్న సందర్భంగా మధిర పట్టణ 21వ డివిజన్ కౌన్సిలర్ రంగా రూప శ్రీనివాస్ ఆధ్వర్యంలో బస్సులో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలను సభా స్థలానికి భారీగా తరలి వచ్చారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రంగా రూప శ్రీనివాస్ మాట్లాడుతూ, రైతు సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు మద్దతుగా కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో సభకు హాజరవుతున్నట్లు తెలిపారు. సభ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మధిర టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు,డెవలప్మెంట్ కమిటీ సభ్యులు రంగా శ్రీను, మాజీ మార్కెట్ చైర్మన్ రంగా హనుమంతరావు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్రగుంట లక్ష్మి రమేష్,టీవీ రెడ్డి, చల్లా శ్రీనివాస్ రెడ్డి, మోచర్ల సురేష్, ఎర్రగుంట కమలాకర్, గాలి ప్రసాద్, యార్లగడ్డ నరసింహారావు, నల్లబోతుల నరసింహారావు, బాబు, కమతం ప్రవీణ్, యమాల ప్రకాష్, దేవిశెట్టి కృష్ణ, చిన్నప్పు, ఆశీర్వాదం, సాలిక సురేష్తో పాటు యువ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యా సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లాలో విజయవంతమైన విద్యాసంస్థల బంద్




రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు మేరకు శుక్రవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో కేజీ నుంచి పీజీ వరకు విద్యాసంస్థల బంద్ విజయవంతంగా జరిగింది. పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్‌కు పలు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు స్వచ్ఛందంగా సహకరించాయి. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇందూరు సాగర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి పోలె పవన్, పీవైఎల్ జిల్లా కార్యదర్శి బి.వి. చారి, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ విద్యను అందించే బాధ్యత నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం వైదొలుగుతోందని విమర్శించారు.

రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడిచినా విద్యారంగ సమస్యల పరిష్కారంపై దృష్టి సారించలేదని ఆరోపించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పేరుతో రాష్ట్రంలోని వేలాది ప్రభుత్వ పాఠశాలలను తగ్గించి గ్రామీణ ప్రాంత విద్యార్థులను విద్యకు దూరం చేసే ప్రయత్నం జరుగుతోందని అన్నారు. దీంతో పేద విద్యార్థులు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై ఆధారపడే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఎంఈఓ, డీఈఓ, ఉపాధ్యాయులు, అధ్యాపకుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, పెండింగ్‌లో ఉన్న రూ.10,500 కోట్ల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ పాఠశాలల ఫీజులను నియంత్రించడంతో పాటు కార్పొరేట్ విద్యాసంస్థలకు విచ్చలవిడిగా ఇస్తున్న అనుమతులను రద్దు చేయాలని కోరారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, ఆ పథకాన్ని ప్రైవేట్ సంస్థలకు కాకుండా మహిళా సంఘాల ద్వారా నిర్వహించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేసి మంత్రులను ప్రజల్లో తిరగనివ్వబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు సంతోష్, హరికృష్ణ, సోహెల్, ఆకారపు నరేష్, గదేపాక సూర్య, లోకేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఒకే చోట 2,160 ఇందిరమ్మ ఇండ్లు

### హుజూర్‌నగర్ మోడల్ కాలనీకి మంత్రి ఉత్తమ్ శంకుస్థాపన



సూర్యాపేట జులై 10; వుదయం ప్రతినిధి రాష్ట్ర చరిత్రలో ఒకే చోట 2,160 ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి పేదలకు అందిస్తున్నామని రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల మరియు నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం హుజూర్‌నగర్ లోని రామస్వామి గుట్ట వద్ద 110 ఎకరాలలో రూ.125 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న 2,160 ఇందిరమ్మ ఇండ్ల మోడల్ కాలనీలిలో లిరూ.20 కోట్లతో చేపట్టే పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. 14 ఏళ్ల కల నెరవేరింది అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని నిరుపేదలు, వ్యవసాయ కూలీలు, రైస్ మిల్లు కార్మికులకు ఆశ్రయం కల్పించాలన్న లక్ష్యంతో 110 ఎకరాల దేవాలయ భూములను మార్కెట్ రేటుకు కొనుగోలు చేసి పనులు ప్రారంభించామని తెలిపారు. రాష్ట్ర విభజన తర్వాత అప్పటి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను మధ్యలోనే నిలిపివేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తన 14 సంవత్సరాల పట్టుదల, కృషితో తిరిగి పనులు ప్రారంభించి ప్రాజెక్టును పూర్తి చేయడం తన చిరకాల స్వప్నమని అన్నారు.

రూ.75 కోట్లతో అంతర్గత రోడ్లు, విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థకు ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించి పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించినట్లు వెల్లడించారు. పేద విద్యార్థులకు ఉచిత ఇంగ్లీష్ మీడియం విద్య కాలనీలో నిర్మించే తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో కాలనీలోని 2,500 మంది విద్యార్థులతో పాటు హుజూర్‌నగర్ పట్టణంలోని పేద విద్యార్థులు కూడా చదువుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. పూర్తిగా ఇంగ్లీష్ మీడియంలోనే విద్యాభ్యాసం ఉంటుందన్నారు. అధికారులకు మంత్రి ఆదేశాలు: పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపికలి చేయాలి. అర్హత లేని వారికి ఇండ్లు ఇస్తే కఠిన చర్యలు ఒకే ఇంట్లో 18 ఏళ్లు నిండిన ఇద్దరు పిల్లలులి ఉంటే అదనంగా మరో ప్లాటు మంజూరు చేయాలి బాత్రూమ్, టాయిలెట్స్‌లి చిన్నగా ఉన్నందున కాలనీ వెలుపల అదనంగా నిర్మించి మున్సిపాలిటీకి మెయింటెనెన్స్ అప్పగించాలి ప్రతి హౌసింగ్ బ్లాక్‌కు మూడు రంగులతో మరో కోటింగ్ వేయించాలి కాలనీకి రెండవ అప్రోచ్ రోడ్డు వేయించాలి 6. జనాభాను బట్టి కాలనీని వార్డులుగా విభజించాలి కాళేశ్వరం ప్రాజెక్టుపై మాట్లాడుతూ డ్యామ్ సేఫ్టీ అధికారులు, క్వాలిటీ కంట్రోల్ నిపుణుల సూచనల మేరకు వచ్చే వేసవిలో మరమ్మతులు పూర్తి చేసిన తర్వాతే డ్యామ్ నింపి నీరు అందిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, పెరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్‌పర్సన్ దొంతగాని శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక, హుజూర్‌నగర్ ఆర్డీవో శ్రీనివాసులు, తాసిల్దార్ కవిత, డీఎస్ఓ మోహన్ బాబు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌ను పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్



మునగాల, జూలై 11( వుదయం):- మునగాల మండలం బరాకత్‌గూడెం గ్రామంలోని 82వ పోలింగ్ బూత్‌ను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ శనివారం ఆకస్మికంగా పరిశీలించారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎన్ఐఆర్) కార్యక్రమం పురోగతిని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

ఇచ్చిన గడువులోగా ఎన్యూమరేషన్ ఫారాలను ప్రతి ఓటరుకు అందించి, వారికి పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. అర్హత ఉన్న ప్రతి ఓటరు వివరాలను సకాలంలో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని బీఎల్ఓ శ్రీనివాస్, బీఎల్ఏ సుమన్‌లకు ఆదేశించారు. ఓటరు వివరాలను అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వాసిమాళ్ల సరితను మండలంలో ఎస్ఐఆర్ కార్యక్రమం అమలు తీరుపై అడిగి తెలుసుకున్నారు. మండలంలోని సిబ్బంది పూర్తి స్థాయిలో పనిచేస్తున్నారని, గడువు కంటే ముందే ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను పూర్తి చేస్తామని తహసీల్దార్ కలెక్టర్‌కు వివరించారు. అలాగే ఓటర్లు, సామాజిక కార్యకర్తలు బీఎల్ఓలు, బీఎల్ఏలకు సహకరించి తమ ఓటరు ఫారాలను సకాలంలో నింపి అందించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సూర్యనారాయణ, ఎంపీడీఓ దిన్‌దయాల్, ఆర్ఐ రామారావు, గ్రామ కార్యదర్శి పవన్, జీపీఓ గోపీనాథ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

